జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం

శుక్రవారం 30,05.2025

# వేసవి క్రీడా శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న వ్యాయామ ఉపాధ్యాయులకు చెక్కులు, మెమెంటో అందజేసిన మంత్రి మండిపల్లి

**రాయచోటి, జనసముద్రం న్యూస్ మే 30:**
రాష్ట్రవ్యాప్తంగా గత నెలరోజుల నుంచి జరుగుతున్న వేసవి శిక్షణ క్రీడా కార్యక్రమంలో పాల్గొన్న వ్యాయామ ఉపాధ్యాయులకు శుక్రవారం రాయచోటి పట్టణంలోని శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో మంత్రివర్యుల చేతుల మీదుగా చెక్కులు, మేమెంటో అందజేశారు.

ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ...

రాష్ట్ర ప్రభుత్వం క్రీడా రంగానికి అధిక ప్రాధాన్యతనిస్తూక్రీడాకారులనుప్రోత్సహిస్తోందన్నారు. ఇందులో భాగంగా గత నెల రోజుల నుంచి రాష్ట్రవ్యాప్తంగా క్రీడాకారులకు వివిధ క్రీడలలో శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ప్రభుత్వం



క్రీడాకారులకు విద్య ఉద్యోగాలలో అధిక ప్రాధాన్యత ఇస్తోందని విద్యార్థులు విద్యతో పాటు క్రీడలలో కూడా రాణించి మంచి క్రీడాకారులుగా గుర్తింపు తెచ్చుకోవాలన్నారు.

రాయచోటి ప్రాంతానికి క్రీడలలో మంచి గుర్తింపు ఉందని ఈ ప్రాంతాన్ని క్రీడా హబ్ గా అభివృద్ధి చేసేందుకు తమ వంతు కృషి చేయడం జరుగుతుందన్నారు.

ఈ సందర్భంగా వేసవి క్రీడా శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న వ్యాయామ ఉపాధ్యాయులకు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చేతుల మీదుగా చెక్కులు, మేమెంటో అందజేశారు.

ఈ కార్యక్రమంలో సాయి ఇంజనీరింగ్ కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ సుధాకర్ రెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ బాలాజీ, ప్రధానోపాధ్యాయులు త్యాగరాజన్ కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెద్దిరెడ్డి రంగారెడ్డి భౌతిక కాయానికి నివాళులర్పించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**లక్కిరెడ్డిపల్లె, జనసముద్రం న్యూస్ మే 30:-**
రాష్ట్ర రవాణా యువజన క్రీడ శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు శుక్రవారం మధ్యాహ్నం లక్కిరెడ్డిపల్లి మండలం, పందిళ్ళపల్లి గ్రామం, నల్లగుండ్లపల్లి కు చెందిన పెద్దిరెడ్డి రంగారెడ్డి మృతి చెందడంతో ఆయన భౌతిక కాయానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మాచర్లలో అంగరంగ వైభవంగా జరిగిన యొనుముల కేశవరెడ్డి జన్మదిన వేడుకలు ఆత్మకూరు వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం, పాలు,పండ్లు పంపిణీ







**జనసముద్రంన్యూస్, మాచర్ల, మే 30**
మాచర్ల టిడిపి సీనియర్ నాయకులు యొనుముల కేశవరెడ్డి పుట్టినరోజు వేడుకలు మాచర్ల పట్టణంలో శుక్రవారం రోజు ఘనంగా నిర్వహించారు.

మాచర్ల నియోజకవర్గం లో టిడిపి పార్టీకి ఆపద కాలంలో నేను సైతం, బ్రహ్మానంద రెడ్డి గెలుపు కోసం అంటూ బ్రహ్మానంద రెడ్డికి అండగా, తోడుగా నిలిచిన నాయకులు, మాచర్ల నియోజకవర్గం లో జూలకంటి బ్రహ్మానందరెడ్డి విజయంలో కీలక భూమిక పోషించిన నాయకులు, యొనుముల కేశవరెడ్డి పుట్టినరోజు శుభాకాంక్షలు ఘనంగా నిర్వహించారు. బ్రహ్మానందరెడ్డి గెలుపే తన గెలుపు, ప్రజల గెలుపుగా భావించి, ఎలక్షన్ సమయంలో మీరు చూపిన తెగువ అమోఘం, మాచర్ల నియోజకవర్గం ప్రజలకు, సొంత క్యాడర్ కు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం పరితపించే నాయకులు యెనుముల కేశవరెడ్డికి మాచర్ల నియోజకవర్గ టిడిపి నాయకులు, జనసేన నాయకులు, మరియు బిజెపి నాయకులుకార్యకర్తలుఅందరితరపునహృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

శుక్రవారం రోజు యొనుముల కేశవరెడ్డి పుట్టినరోజు సందర్భంగా మాచర్ల పట్టణంలోని నెహ్రూ నగర్ లో కొప్పుల గోపి ఆధ్వర్యంలో, కేక్ కట్ చేసి, అయనను దుశ్శాలువాలతో సత్కరించి, ఘనంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలోజనసేన పార్టీ మాచర్ల నియోజకవర్గం అధికార ప్రతినిధి నక్షత్రపు ప్రసాదరావు, కొమెర శివ, ఉప్పుతోళ్ల శ్రీనివాసరావు (ముఠామేస్త్రి), షేక్ అబ్దుల్ షరీఫ్, షేక్ మీరావలి తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

అలాగే పట్టణంలోని రైల్వే గేట్ సమీపంలో టిడిపి మైనార్టీ నాయకుడు షేక్ యాసిన్ ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి కేశవరెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం దుర్గి మండల పరిధిలోని ఆత్మకూరు అనాధాశ్రమం లో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి, వారికి పాలు, పండ్లు అందజేసి, వాళ్ళ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. తదనంతరం మాచర్ల చెన్నకేశవ ఆలయంలో యొనుముల కేశవరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి, తదుపరి ఆయన చేతుల మీదుగా మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేసి అందరికీ చీరలు అందజేశారు.

ఈ కార్యక్రమంలో మాచర్ల పట్టణ అధ్యక్షులు కొమెర దుర్గారావు, కొప్పుల గోపి, షేక్ యాసిన్, కొమేర శివ,జగడాలశ్రీనివాసరావు,తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 1 నుండి రేషన్ సరుకులు చౌక దుకాణాల ద్వారా పంపిణీ జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్

**రాయచోటి, జనసముద్రం న్యూస్ మే 30:**
అన్నమయ్య జిల్లా లోని రేషన్ కార్డు దారులకు తెలియజేయడం ఏమనగా ప్రభుత్వ ఆదేశాల మేరకు జూన్ 1తేది నుండి రేషన్ సరుకులు చౌక దుకాణాల ద్వారా పంపిణీ చేయబడతాయని జిల్లా సంయుక్త కవిత ఆదర్శ రాజేంద్రన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రతి నెల 1వ తేదీ నుంచి15వ తేదీ వరకు ప్రతి రోజు నిర్దేశించిన సమయాల్లో ఉదయం 8.00 నుండి 12.00 గంటల వరకు మరియు సా.4.00 గంటల నుండి 8.00 గంటల వరకు చౌక ధరల దుకాణాలను తెరిచి ఉండాలని రేషన్ డీలర్లను ఆదేశించారు. ఏక లేదా ద్విసభ్య కార్డులలోని వారి వయస్సు 65 సంవత్సరాలు పైబడి వారికి, దివ్యాంగులకు వారి ఇంటి వద్దనే రేషన్ పంపిణీ 1 తేది నుండి 5 వతేది వరకు 12 గంటల నుండి 4 గంటల మధ్య సమయములో పంపిణి చేయబడును. చౌక ధరల దుకాణముల ద్వారా బలవర్ధకమైనబియ్యము, చెక్కర మరియు కొన్ని దుకాణములనందు జొన్నలు కూడా లభ్యాముగా వున్నవి. బియ్యం మరియు జొన్నలు పూర్తిగా ఉచితం. తెల్ల రేషన్ కార్డుదారులకు చెక్కర అరకిలో ఏ రు.17/- కు, అంత్యోదయ కార్డుదారులకుచెక్కర ఒకకిలో ఏ 13.50/- కు లభించును. కార్డుదారులు తప్పక రసీదు పొందవలెనని తెలియజేయడమైనది.

# కేశవరెడ్డి కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన షేక్ జానీ భాష

**జనసముద్రంన్యూస్,మే 30,మాచర్ల**
మాచర్ల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ,సీనియర్ నాయకులు, యొనుముల కేశవరెడ్డి కి, హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు, ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, మీరు మరింత ఉన్నంత స్థాయికి ఎదగాలని, మనస్ఫూర్తిగా కోరుకుంటూ, పదో వార్డ్, 63వ బూత్ ఇంచార్జ్, షేక్ జానీ భాష పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు.



# సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులు లైఫ్ సర్టిఫికెట్ అందజేయాలి




జన సముద్రం న్యూస్ జైపూర్ మే 30: సిఎం పిఎఫ్ నుండి పెన్షన్ తీసుకునే సింగరేణి మాజీ ఉద్యోగులందరూ ప్రతి సంవత్సరం నవంబర్ నెలలో జీవన్ ప్రమాణం (లైఫ్ సర్టిఫికెట్) సి ఎం పి ఎఫ్ వారికి అందజేయవలసి ఉంటుందని, లేనిపక్షంలో మాజీ ఉద్యోగులకు సీఎం పిఎఫ్ పెన్షన్ జనవరి నెల నుండి నిలిపివేయడం జరుగుతుందని ఇది ప్రతి సంవత్సరం జరిగే విధానమని, ఇటీవల సీఎం పిఎఫ్ వారు పెన్షన్ పంపిణీ బాధ్యతని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ధనాబాద్ వారికి అప్పగించారని, దేశవ్యాప్తంగా సీఎం పిఎఫ్ పెన్షనర్స్ అందరికీ పెన్షన్ పంపిణీ చేసే బాధ్యతను 2023 సంవత్సరం నుండి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ధనాబాద్ చేపట్టారని, ఇటీవల చాలామంది సింగరేణి మాజీ ఉద్యోగులు జీవన్ ప్రమాణం (లైఫ్ సర్టిఫికెట్) అందజేయక పోవటం వలన, లేదా ఇతర కారణాల వల్ల నెలవారీ పెన్షన్లు ఆగిపోయాయని, కావున ఎవరైతే జీవన్ ప్రమాణ్ (లైఫ్ సర్టిఫికెట్) ను దగ్గర్లోని మీసేవ సెంటర్లో ఆన్లైన్ ద్వారా అందజేసి అదే జీవన్ ప్రమాన్ (లైఫ్ సర్టిఫికెట్)ను దగ్గర్లోనే స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకులో కానీ జీవన్ ప్రమాణ్ కాఫీ మెయిల్ ద్వారా పంపగలరని, లేదా ఎస్ బి ఐ చిరునామా అసిస్టెంట్ జనరల్ మేనేజర్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంక్ మోర్ బ్రాంచ్ (మెయిన్) కట్రస్ రోడ్డు ధనాబాద్ ఝూర?ండ్ -826001 చిరునామాకు పంపించాలని జనరల్ మేనేజర్ వెల్ఫేర్ ఆఫీసర్ జీవీ కిరణ్ కుమార్ తెలిపారు

# వలిగొండ మండలం కేర్చిపల్లి గ్రామానికి బస్సు పున: ప్రారంభించాలని కుట్టు డిపో మేనేజర్ కు వినతి పత్రం ఇచ్చిన మాజీ సర్పంచ్ మద్దెల మంజుల నాగరాజ్..

జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా :
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో కెచ్ పల్లి గ్రామం మాజీ సర్పంచ్ మద్దెల మంజుల నాగరాజు తమ గ్రామ ప్రజలతో కలిసి యాదగిరిగుట్ట డిపో మేనేజర్ మా గ్రామానికి సంవత్సరం క్రితం వరకు ఉదయము మరియు సాయంత్రం వేళలో బస్సు సౌకర్యం ఉండేది.. గత సంవత్సర కాలం నుండి మా ఊరికి బస్సు సౌకర్యం లేకపోవడంతో మా గ్రామ ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు.. ముఖ్యంగా స్కూల్ కి వెళ్లాల్సిన బడి పిల్లలు. వృద్ధులు, మహిళలు చాలా ఇబ్బందులు పడుతున్నారు అని తెలిపారు. కొత్తగా ఏర్పడిన ప్రజా ప్రభుత్వంలో, మహిళలు ఫ్రీ బస్ సౌకర్యం అనుభవిస్తున్నారు, కానీ మా ఊరి గ్రామ మహిళల కి బస్సు సౌకర్యం లేకపోవడం



దురదృష్టకరంఅని అన్నారు. మా గ్రామానికి ప్రజా రవాణా లేకపోవడం వల్ల మహిళలు, వృద్ధులు, పిల్లలు చాలా ఇబ్బందులు పడుతున్నారు అని డిపో మేనేజర్ గారికి వినతిపత్రం అందజేశారు..



ఇట్టి కార్యక్రమంలో బి జంగేయా,నర్సిమ్మ, చిన్నం అంజమ్మ, కే. అలివేల, లక్ష్మమ్మ, చంద్రకళ, గ్రామ యువ నాయకులుమద్దెల నిఖిల్, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# నల్గొండ జిల్లాలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య







**జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా :**
నేడు సూర్యా dccపేట ఇంటిగ్రేటెడ్ డిస్ట్రిక్ ఆఫీస్ కాంప్లెక్స్లో ఉమ్మడి నల్లగొండ జిల్లా(నల్లగొండ, సూర్యాపేట,యాదాద్రి భువనగిరి) సమీక్షా సమావేశంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య మంత్రుల తో కలసి పాల్గొన్నారు.

ఈ సమీక్ష సమావేశంలో జిల్లా ఇంచార్జ్ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ,కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి , మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చామల కిరణ్ కుమార్ రెడ్డి ఇతర ప్రజా ప్రతినిధులు జిల్లా ఉన్నతాధికారులు హాజరయ్యారు..

వరి ధాన్యం సేకరణ,వానాకాలం పంటల సన్నాహకాలు, భారీ వర్షాలకు ముందు జాగ్రత్త చర్యలు ఇందిరమ్మ ఇండ్లు,భూభారతిలి వంటి అంశాలపై సమీక్ష జరిగింది.. ప్రజలకు ఉపయోగపడే విధంగా అధికారులు సమర్థంగా వ్యవహరించాలని ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రతినిత్యంకృషిచేయాలని ఈ సమావేశంలో చర్చించారు.

# పేద ప్రజల పాలిట వరం.ఇందిరమ్మ ఇండ్లు

**- నియోజకవర్గంలో 3500 ఇండ్లు మంజూరు**
**- నమూనా గృహాల్ని ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్**





**జన సముద్రం న్యూస్**
**కోహెడ మే 30:( కోహెడ ప్రసాదరావు)**
ఇండ్లు లేని పేద ప్రజల పాలిట ఇందిరమ్మ ఇండ్లు వరంలా మారతాయని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో శుక్రవారం ఆయన సుడిగాలి పర్యటన చేపట్టారు. హుస్నాబాద్, కోహెడ, చిగుర మామిడి మండలాల్లో ఆయన ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. నియోజకవర్గంలోని కోహెడ మండల కేంద్రంలో రైతు వేదిక ప్రక్కన నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు నమోనా గృహాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ మను చౌదరి, సంయుక్త కలెక్టర్ గరీమా అగర్వాల్ తో కలిసి ప్రారంభించారు. తొలుత పూజా కార్యక్రమాలు నిర్వహించి, వేదమంత్రోచ్చారణల మధ్య గృహప్రవేశం చేశారు. ఈ గృహాన్ని నిర్మాణ శాఖ కార్యాలయానికి కేటాయిస్తూ ఏ ఈ అధికారిని కార్యాలయంలో కూర్చోబెట్టి సన్మానించారు. అంతకుముందు రైతు వేదిక సమావేశ మందిరములో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, మండలంలో మొదటి విడతగా 392 ఇండ్లను మంజూరీ చేశామని ఈ మేరకు లబ్ధిదారులకు మంజూరీ పత్రాలను ఆయన పంపిణీ చేశారు. నియోజకవర్గంలో 1500 ఇండ్లు ఈ సంవత్సరం మంజూరి అయ్యాయని మరో రెండు నెలల్లో రెండవ విడత ఇండ్లు మంజూరి అవుతాయని మంత్రి స్పష్టం చేశారు. ఇల్లు వేగంగా కట్టుకొని గృహప్రవేశాలు చేయాలని ఆయన లబ్ధిదారులను కోరారు విడతలవారీగా నిధులు మంజూరీ చేస్తూ మొత్తం ఐదు లక్షల రూపాయలను ప్రభుత్వం ఇస్తుందని, ఇల్లు నిర్మాణంలో ఇంకా డబ్బులు అవసరం అయిన పక్షంలో మహిళా సంఘాలు ద్వారా లక్ష రూపాయల లోను పొందవచ్చునని సూచించారు.. 10 ఏళ్ల తర్వాత పెద్ద మొత్తంలో పేద ప్రజలకు గృహ వసతి కల్పించిన ప్రభుత్వంగా తమ కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుందని, ఇందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధతో ఇండ్లు మంజూరి చేశారని ఆయన అన్నారు. లబ్ధిదారులు త్వరితగతిన ఇండ్లు నిర్మించుకోవాలని, ఇంకా ఇండ్లు లేని పేద ప్రజలు ఉంటే రెండవ విడత లో మంజూరీ చేస్తామని ఆయన వివరించారు. ఇంకా ఈ సమావేశములో ఆర్డీవో రామ్మూర్తి హౌసింగ్ డిఈ లు శంకర్, శ్రీనివాస్, వివిధ గ్రామాల నుండి వచ్చిన లబ్ధిదారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనగా, ఏసీపీ, ఎస్సై ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

# కృతజ్ఞతలు తెలిపిన కార్పొరేటర్

**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ మే 30**
జై హింద్ . జై భారత్ ర్యాలీ. విజయవంతము చేసినందుకు మల్కాజిగిరి కాంసెన్సీ కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు ధన్యవాదాలు ఏఐసిసి ప్రతిష్టాత్మంగా తీసుకొని జైహింద్ సభ కార్యక్రమంలో భాగంగా నిన్నటి రోజున మల్కాజిగిరి కాంసెన్సీ ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసినందుకు మీ అందరికీ మరీమరీకృతజ్ఞతలుతెలిపినకార్పొరేటర్ నుటముపైముడు డివిజన్ మచ్చ బొల్లారం కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ ఏఐసీసీ డెలికేట్ నెంబర్ రాచ. చంద్రశేఖర్ తోట. లక్ష్మీకాంత్ రెడ్డి ఏ బ్లాక్ అల్వాల్ సర్కిల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు. నిమ్మ అశోక్ రెడ్డి బి బ్లాక్ మల్కాజ్గిరి సర్కుల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు. వెంకటేష్ యాదవ్ కో కన్వీనర్ సిఎల్ యాదగిరి

